TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 133 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, ఏప్రిల్ 13 , 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-


# రాజధానిపై వైకాపా మూడు ముక్కలాట



- ఓటేసిన వారిని కాటేసే రకం జగన్
- వైకాపాలో నష్టపోయింది ఎక్కువగా ఎస్సీలే
- కొల్లూరు ప్రచార సభలో చంద్రబాబు విమర్శలు

**బాపట్ల, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని సీఎం.. మూడు రాజధానులు కడతారా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటు వేసిన వారినే కాటేసే రకం.. జగన్ అని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కువ నష్టపోయింది ఎస్సీలేనన్నారు. దళితుల కోసం పెట్టిన 25 కార్యక్రమాలను రద్దు చేసి, వారిని అన్ని రకాలుగా మోసం చేశారని మండిపడ్డారు. 'ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్తున్నారు. అమరావతి పూర్తయితే ఇక్కడే అందరికీ ఉపాధి దొరికేది. ఈ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును ఎంత పూర్తి చేశారు? డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్, గైడ్ బండ్ పోయాయి. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగింది. నాసిరకం మద్యం తాగి అనేకమంది ప్రాణాలు పోతున్నాయి. నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయి. వైకాపా అరాచకాలపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎన్డీయే అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## ఏపిలోనూ ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు

లోకేశ్ ఫోన్ ట్యాప్ అయిందంటూ టిడిపి ఆందోళన
ఇసికి ఫిర్యాదు చేసిన పార్టీ నేతలు

2

## జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమే

- ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి చేసి చూపా
- లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించా
- 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశా
- ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మీ జగన్ అధికారంలోకి రావాలి
- ఇవి చంద్రబాబు మోసాలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం
- అబద్ధాల బుర్రకథలతో ఆ ముగ్గురూ వస్తున్నారు..తస్మాత్ జాగ్రత్త
- గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ సభ వద్ద సీఎం జగన్

5



## కవితకు మూడురోజుల సిబిఐ కస్టడీ

- అనుమతించిన రౌజ్ అవెన్యూ కోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీ విధిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఏప్రిల్ 15వ తేదీ వరకు సీబీఐ కస్టడీలో ఉండనున్నారు. ఏప్రిల్ 15న ఉదయం 10 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఢిల్లీ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరగా.. కేవలం మూడు రోజుల కస్టడీకి మాత్రమే కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో కవితను రౌజ్ అవెన్యూ కోర్టు నుంచి సీబీఐ ప్రధాన కార్యాలయానికి అధికారులు తరలించనున్నారు. శుక్రవారం నుంచే మూడు రోజుల పాటు కవితను సీబీఐ విచారించనుంది. లిక్కర్ కేసులో కవిత పాత్ర, వంద కోట్ల ముడుపుల వ్యవహారం, సౌత్ గ్రూప్, భూముల వ్యవహారంపై కవితను సీబీఐ విచారణ చేయనుంది. మరోవైపు ఈ కేసులో మాజీ ఆడిటర్ బుచ్చిబాబు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా, ఆయన వాట్సప్‌లో చేసిన డేటాకు అనుగుణంగా కవిత విచారణ సాగబోతోంది. ఈ కేసులో అప్రూవల్‌గా మారిన అనేక మంది ఇచ్చిన ఆధారాల ద్వారానే విచారణ కొనసాగనుంది. ఇటీవల పది రోజుల పాటు ఈడీ కస్టడీలోకి తీసుకుని విచారించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసుకు సంబంధించి కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు పలు అంశాలపై కవితను సీబీఐ విచారించనుంది. ఈ కేసులో సీబీఐ లోతుగా దర్యాప్తు చేయనుంది. కస్టడీ అనంతరం కోర్టు ముందు సీబీఐ ఏయే అంశాలను ప్రస్తావిస్తుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



## ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

- ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు
- రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి
- ఎక్కడికక్కడ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి
- సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి
- సింగూరు జలాలను కూడా వినియోగించుకోవాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

2

ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th/ INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

- ధరలు తగ్గించి, తరుగు పేరుతో మోసం చేస్తే చర్యలు
- రైతులను మోసం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- మంచినీటి సరఫరాలో నియంత్రణ పాటించాలి
- ఎక్కడిక్కడ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి
- సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని పంపింగ్ చేయండి
- సింగూరు జలాలను కూడా వినియోగించుకోవాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాఉట, వారిని మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు.. బస్తీలకు తక్కువ నీరు విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలని సూచించారు. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిం చాలని సూచించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కళ్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల టైమ్ కావటంతో కొన్ని చోట్ల రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎండల దృష్ట్యా రాబోయే రెండు నెలలు మరింత కీలకమని సీఎం అప్రమత్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవటం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పటి కంటే భూగర్భ జల మట్టం పడి పోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని సూచించారు.

## కర్నూలులో కూటమికి భారీ దెబ్బ

**పల్నాడు, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

మాటపై నిలబడే నాయకుని నాయకత్వంలో పని చేయడానికి వైఎస్సార్‌సీపీలో చేరేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు. కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని సీఎం జగన్ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లాలో టీడీపీ కూటమికి భారీ షాక్ తగిలింది. టీడీపీ, బీజేపీని వదిలి ఆ పార్టీల కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. పల్నాడు జిల్లా ధూళిపాళ్ల నైట్ స్టే పాయింట్ వద్ద ఆలూరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి. తెలుగుదేశం పార్టీ కీలక నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి, బీజేపీకి చెందిన మాజీ మేయర్, ఆలూరు నియోజకవర్గ నేత కురువ శశికళ, ఆంధ్రప్రదేశ్ కురవ సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణమోహన్, తదితరులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు.

# ఎపిలోనూ ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు

- లోకేశ్ పోన్ ట్యాప్ అయిందంటూ టిడిపి ఆందోళన
- ఇసికి ఫిర్యాదు చేసిన పార్టీ నేతలు

**అమరావతి, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

ఫోన్ ట్యాపింగ్ అంశం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు రేపుతోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని టిడిపి ఆరోపిస్తోంది. దాంతో సీఎం జగన్‌పై తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ ఆదేశాలతో ప్రతిపక్ష నేతల ఫోన్లను అధికారులు ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. టీడీపీ ముఖ్య నేత నారా లోకేష్ ఐ ఫోన్ వాడుతుంటారు. ఆయన మొబైల్ ట్యాపింగ్ అయినట్టు అలర్ట్ మెసేజ్ వచ్చింది. ట్యాపింగ్ అంశాన్ని యాపిల్ సంస్థ సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టారు. తన మొబైల్ ట్యాపింగ్ అయ్యిందని లోకేశ్ స్పష్టం చేశారు. విపక్ష నేతలే కాదు ఎన్నికల అధికారుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు మాజీమంత్రి దేవినేని ఉమ. సీఎం జగన్ ఆదేశాలతో అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ 175 నియోజకవర్గాల్లో ఉన్న ప్రతిపక్ష నేతల మొబైల్స్ ట్యాప్ చేస్తున్నారని వివరించారు. సీఎం జగన్ ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని దేవినేని ఉమ అన్నారు. డీజీపీ నిర్దేశరలో ట్యాపింగ్ జరుగుతుందని.. అడిషనల్ డీజీ, డీఎస్పీలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై సీఎం జగన్ సమాధానం చెప్పాలని ఉమ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ట్యాపింగ్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ నేత కనకమేడల రవీంద్ర ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో చేసిన దోపిడీపై సీఎం జగన్‌కు భయం పట్టుకుందని దేవినేని ఉమ ఆరోపించారు. అందుకోసమే ప్రజల వ్యక్తిగత జీవితాల్లో తొంగి చూస్తున్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, సీఎంవో అదనపు కార్యదర్శి ధనుంజయ రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై పార్టీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వరరావు స్పందించారు. ఒంగోలులో టీడీపీ నేతలపై దాడి అంశాలపై అదనపు సీఈఓ కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో చాలామంది పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వర్ల రామయ్య ౹÷ర్ అయ్యారు. పోలీసులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మార్పు రావడం లేదన్నారు. పోలీసులు మాన్యువల్ ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేకు పోలీసులు సెల్యూట్ చేయడం ప్రోటోకాల్ అవుతుంది కానీ ఎమ్మెల్యే కుమారుడు, భార్య, కుటుంబ సభ్యులకు సెల్యూట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కుమారుడి కారు డోరు సీఐ భక్తవత్సల్య రెడ్డి తీయడం ఏంటని నిలదీశారు. ఇలాంటి అధికారుల వల్లే పోలీసు వ్యవస్థ భ్రష్టుపడుతోందని సీఐ భక్తవత్సల్య రెడ్డిపై ఫిర్యాదు చేశాం. ఎన్నికల విధులకు ఆయన అర్హుడు కాదు. జైలులో ఉన్నవారిపై కేసులు పెట్టారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై అదనపు సీఈఓకు ఫిర్యాదు చేశాం. పోలీసులపై ఫిర్యాదు చేద్దామంటే డీజీపీ అపాయింట్మెంట్ దొరకడం లేదు. ఆయన సీఎంకు జవాబుదారీ కాదు. రాష్ట్ర ప్రజలందరికి జవాబుదారీ. పులివెందుల నుండి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న బీటెక్ రవికి గన్ మెన్ లు ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ఆయన ప్రాణాలకు ముప్పు లేదని ఎస్పీ రిపోర్ట్ ఇచ్చారు. కానీ 38 కేసులు ఉన్న జగన్ పై పోటీ చేస్తున్న బీటెక్ రవికి భద్రత కల్పించకపోవడం ఎంత వరకు కరెక్ట్ అని వర్ల రామయ్య అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా పోలీసులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని టీడీపీ సీనియర్ లీడర్ దేవినేని ఉమా మహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. బందరులో పేర్ని నాని, కిట్టు విధ్వంసంపై సరైన కేసులు నమోదు చేసి ఉంటే ఒంగోలులో ఈ ఘటన జరిగి ఉండేది కాదన్నారు. సెర్ప్ సీఈఓగా మురళీధర్ రెడ్డి అనర్హుడని ఫైర్ అయ్యారు. లోకేశ్ ఐ ఫోన్ ట్యాపింగ్ కు గురయిందన్నారు. డీజీపీ ,ఇంటెలిజెన్స్ డీజీ అధికారాన్ని దుర్వినియోగపరిచి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని ఆరోపించారు.

## పసుపుబోర్డు ఏర్పాటుపై అస్పష్టత

- జీవోలో ఎక్కడా స్పష్టా లేదన్న జీవన్ రెడ్డి

**నిజామాబాద్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

మోడీకి పసుపు బోర్డు ఇవ్వడం ఇష్టం లేదని అందుకే జీవోలో ఎక్కడ బోర్డు ఏర్పాటు చేస్తున్నారో స్పష్టత లేదని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోసం అరవింద్ ఒక బాండు రాస్తే.. మోడీ ఒక బాండు ఇచ్చాడని విమర్శించారు. ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి షుగర్ ఫ్యాక్టరీ తెరిపించని అరవింద్ ఇప్పుడు సహకరిస్తే నెల రోజుల్లో తెరిపిస్తాను అనడం విడ్డూరంగా ఉందని జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పై కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇందిరాగాంధీ దయతో మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. పాకిస్తాన్ చైనాల మెడలు వంచిన ఇందిరా గాంధీ.. సర్జికల్ స్ట్రైక్ చేసి తీవ్రవాదులను మట్టికలిపారని తెలిపారు. మోడీ మాత్రం పిలువని పేరంటానికి వెళ్లి నవాజ్ షరీఫ్ వద్ద ఖీర్ కురుమ తినివచ్చారని ఎద్దేవా చేశారు. ఇందిరాగాంధీని అపర దుర్గాదేవిగా పోల్చిన వాజ్ పాయ్ లాంటి లౌకికవాదులుగా ఉండాలని.. స్వార్థ రాజకీయాల కోసం కాదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఒక లౌకిక వాదానికి, జాతీయవాదానికి కట్టుబడి ఉందన్నారు.

## పెట్టుబడిదారులకు ఓటేసి మోసపోవద్దు

- ప్రచారంలో మాజీమంత్రి కొప్పల

**పెద్దపల్లి, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల సమయంలోనే ప్రజల ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు ఓటేసి మోసపోవద్దని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. సింగరేణి కార్మికుడి బిడ్డనైనా తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. 20 ఏండ్ల రాజకీయ జీవితం, మంత్రిగా చేసిన అనుభవంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జల్లా సుల్తానాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం వాకర్స్‌తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కూరగాయల మార్కెట్‌కు వెళ్లి వ్యాపారులు, వినియోగదారులను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే వలసదారులు, ఎన్నికలు ముగిసిన వెంటనే కన్నెత్తి చూడరని చెప్పారు. ప్రాంతానికి తన సేవలు అవసరమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించి.. తనకు పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని తెలిపారు. ఈ నియోజకవర్గం పూర్తిగా సింగరేణి గనులతో కూడుకున్నదనీ.. తాను సింగరేణిలో 26 ఏళ్లుగా పనిచేసిన కార్మికుడిననీ ఈ ప్రాంతం వారితో తనకు సంబంధాలున్నాయని అన్నారు. పెద్దపల్లి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని కోరారు. చూట్టపు చూపుగా వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దని సూచించారు.

## పసుపుబోర్డు ఏర్పాటుపై అస్పష్టత

- జీవోలో ఎక్కడా స్పష్టా లేదన్న జీవన్ రెడ్డి

**నిజామాబాద్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

మోడీకి పసుపు బోర్డు ఇవ్వడం ఇష్టం లేదని అందుకే జీవోలో ఎక్కడ బోర్డు ఏర్పాటు చేస్తున్నారో స్పష్టత లేదని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోసం అరవింద్ ఒక బాండు రాస్తే.. మోడీ ఒక బాండు ఇచ్చాడని విమర్శించారు. ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి షుగర్ ఫ్యాక్టరీ తెరిపించని అరవింద్ ఇప్పుడు సహకరిస్తే నెల రోజుల్లో తెరిపిస్తాను అనడం విడ్డూరంగా ఉందని జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పై కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఇందిరాగాంధీ దయతో మోదీ ప్రధానమంత్రి అయ్యారని విమర్శించారు. పాకిస్తాన్ చైనాల మెడలు వంచిన ఇందిరా గాంధీ.. సర్జికల్ స్ట్రైక్ చేసి తీవ్రవాదులను మట్టికలిపారని తెలిపారు. మోడీ మాత్రం పిలువని పేరంటానికి వెళ్లి నవాజ్ షరీఫ్ వద్ద ఖీర్ కురుమ తినివచ్చారని ఎద్దేవా చేశారు. ఇందిరాగాంధీని అపర దుర్గాదేవిగా పోల్చిన వాజ్ పాయ్ లాంటి లౌకికవాదులుగా ఉండాలని.. స్వార్థ రాజకీయాల కోసం కాదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఒక లౌకిక వాదానికి, జాతీయవాదానికి కట్టుబడి ఉందన్నారు.

## ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన అవకాశాలు

- ఎన్నికల సమయంలో ఇసి ఆదేశాలే శిరోధార్యం
- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఫోరం స్పష్టం

**విశాఖపట్నం, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రజాస్వామ్యం అంటే అందరికీ సమాన అవకాశాలు దక్కడమని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఫోరం స్పష్టం చేసింది. పోటీ చేసే అభ్యర్థులకు, పార్టీలకు సమాన అవకాశాలు ఇవ్వాలని కోరింది. శుక్రవారం విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షుడు, మాజీ

సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఈసీ ఇచ్చిన ఆదేశాలే శిరోధార్యమని చెప్పారు. పింఛన్ల పంపిణీ విషయాన్ని పరస్పరం నిందించుకుంటున్నారు. వైకాపాలో కొందరు వ్యక్తులు ప్రజాస్వామ్య స్ఫూర్తిని పాటించడం లేదు. సీఎఫ్‌డీని విమర్శించడం శోచనీయం. ఈ పద్ధతి మార్చుకోవాలి. ఈ నెలలో పింఛన్ల పంపిణీ ఆలస్యం చేశారు. మే నెల పింఛన్లకు స్పష్టమైన కార్యాచరణ తీసుకోవాలని కోరుతున్నాం. మండుటెండల్లో వృద్ధులను ఇబ్బంది పెట్టడం సరికాదని ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియకు దూరంగా మాత్రమే ఉంచారని, రాజీనామా చేసిన వారిని మళ్లీ తీసుకుంటామనడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఫోరం ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ తెలిపారు. వాలంటీర్లు బూత్‌లో ఉంటే ఎన్నికలు సజావుగా జరగవని ఈసీకి చెప్పామన్నారు. 'వాలంటీర్లపై మాకు సానుభూతి ఉంది. రద్దు చేయాలని మేం కోరలేదు. వాలంటీర్ల ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూడటాన్నే మేం వ్యతిరేకిస్తున్నాం. అధికార, ప్రతిపక్షాల ప్రలోభాలకు లొంగ వద్దని వాలంటీర్లను కోరుతున్నాం. వాలంటీర్లను ప్రధాన సమస్యగా సృష్టించడాన్ని సీఎఫ్‌డీ వ్యతిరేకిస్తోంది. రాష్ట్రం అప్పులు రూ.14 లక్షల కోట్లకు చేరుతున్నాయి. ఒక్కొక్కరిపై సుమారు రూ.2 లక్షల అప్పు ఉంది. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యత సాధించాలి. ప్రభుత్వ సలహాదారులు ఏదైనా పార్టీకి ప్రచారం చేయవచ్చా? వాళ్లు గౌరవ వేతనం తీసుకుంటున్నారు. సమయం, సందర్భం మేరకు కచ్చితంగా ఉండాలని సీఈవోను కోరాం' అని నిమ్మగడ్డ తెలిపారు.

## పెట్టుబడిదారులకు ఓటేసి మోసపోవద్దు

- ప్రచారంలో మాజీమంత్రి కొప్పల

**పెద్దపల్లి, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల సమయంలోనే ప్రజల ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు ఓటేసి మోసపోవద్దని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. సింగరేణి కార్మికుడి బిడ్డనైనా తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. 20 ఏండ్ల రాజకీయ జీవితం, మంత్రిగా చేసిన అనుభవంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జల్లా సుల్తానాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం వాకర్స్‌తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కూరగాయల మార్కెట్‌కు వెళ్లి వ్యాపారులు, వినియోగదారులను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే వలసదారులు, ఎన్నికలు ముగిసిన వెంటనే కన్నెత్తి చూడరని చెప్పారు. ప్రాంతానికి తన సేవలు అవసరమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించి.. తనకు పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని తెలిపారు. ఈ నియోజకవర్గం పూర్తిగా సింగరేణి గనులతో కూడుకున్నదనీ.. తాను సింగరేణిలో 26 ఏళ్లుగా పనిచేసిన కార్మికుడిననీ ఈ ప్రాంతం వారితో తనకు సంబంధాలున్నాయని అన్నారు. పెద్దపల్లి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని కోరారు. చూట్టపు చూపుగా వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దని సూచించారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఏప్రిల్ । 13 । 2024



# అంగరంగ వైభవంగా ఉరుసు మహోత్సవం





**జపత్తికొండ, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ పట్టణంలోని కొండపై వెలిసిన హజరత్ గోఖార్ వలి స్వాముల వారి ఉరుసు ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వెనుక కాలనీ నుండి దర్గా నిర్వాహకులు స్వామివారి చాదర్ల ను డప్పులు, మేళ తాళాల నడుమ పట్టణ పురవీధుల నుండి భారీ ఊరేగింపుతో స్వామి వారి సన్నిధికి చేర్చారు. అనంతరం దర్గాలు ప్రత్యేక ఫాతిహాలను నిర్వహించారు. ఈరోజు (శనివారం) నిర్వహించే జియారత్ ఫాతిహాలతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని దర్గా నిర్వాహకులు డీఎస్ హాజీ లతీఫ్, హాజీ లాలు, ఖాసిం, బాబర్, షేక్ షా వలి, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరీద్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సెల్ విజిలెన్స్ కమిటీ మెంబర్స్ తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**కర్నూలు/కల్లూరు, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):**

కల్లూరు పట్టణం వైసీపీ 20వ వార్డు వైసీపీకి చెందిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ శుక్రవారం నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, కల్లూరు మండల నాయకులు పూసలూరు ప్రభాకర్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం: గౌరు చరిత రెడ్డి



**గుడివేముల, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

గడివేముల మండలం పెసరవాయిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి శుక్రవారం పర్యటించారు. సాయంత్రం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ బంగాళా శ్రీనివాస్ రెడ్డి, బొల్లవరం మాజీ సర్పంచ్ సుభద్రమ్మ, తిరుపాడు బి వి ఎన్ రాజు, గిరిబాబు, యుగంధర్ రెడ్డి, తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సభను విజయ వంతం చేయండి



**నర్సంపేట, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఆధ్వర్యంలో

నేడు జరగబోయే పోలింగ్ బూత్ విజయ సంకల్ప సభ ను విజయవంతం చేయగలరని నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు లిశీలం రాంబాబు అన్నారు. బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయగలరని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి లిప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గెలుపులో భాగస్వామ్యం కావాలని ప్రతి బూత్ నుండి అత్యధిక ఓట్లు పడేవిధంగా కార్యచరణ జరపాలని అన్నారు నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి ఇన్చార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు,గూడూరు సందీప్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్ ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), పొదిళ్ల రామచందర్, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజీ నరేందర్, మధ్యల శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్,చేనునరేష్, యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి కుసుమ భవాని శంకర్ ఉపాధ్యక్షులు కోమండ్ల సప్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టిన పూడూరు గ్రామస్తులు







**కర్నూలు, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం రోజు కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు మండలం పూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ మరియు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్ (లక్కీ-2) ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా శు క్రవారం వారం రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గ్రామంలోని సుంకులమ్మ ఆలయం,దర్గా, చర్చిల నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ... తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామంలో తాను చేసిన అభివృద్ధి పనులను గ్రామ ప్రజల వివరించారు. తనను ఎమ్మెల్యేగా రాంపుల్లయ్య యాదవ్ ని ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే శక్తివంచన లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే చూపిస్తామని మిగతా పార్టీల నాయకుల మాదిరిగా కేవలం స్వార్థపూరితమైన పనులకు మేము వ్యతిరేకమని ఎవరో ఒకరు సిఫారసు చేస్తే పనులు చేసే వ్యక్తులం కాదని నియోజకవర్గంలోని సామాన్య ప్రజలు ఎల్లప్పుడు అండగా ఉంటూ ఏదైన సమస్య వస్తే నేరుగా తమ వద్దకు వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటే అటువంటి వారికి అండగా ఉంటామని మే 13 వ తారీఖున జరగబోయే ఎన్నికలలో రెండు ఓట్లను హస్తం గుర్తుకు వేసి వేయించి తమను గెలిపించాలని ఓటర్లను ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి పరిగెల మురళీకృష్ణ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కె.బాబురావు, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధు యాదవ్, డీసీసీ సెక్రటరీ ఇలియాస్ భాష, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ప్రమీల, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మురళీకృష్ణ అభిమానులు రాంపుల్లయ్య యాదవ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాల ఎర్రప్పగారి ఈరన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన

- ఆలూరు టీడీపీ యువనేత గిరిమల్లేష్ గౌడ




**ఆలూరు, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామంలో శుక్రవారం ఉదయం 07 గంటల సమయంలో ఎర్రప్పగారి ఈరన్న (68) టీడీపీ నాయకులు బీపీ డౌనుతో మృతి చెందినట్లు సమాచారం తెలిసింది. సమాచారం తెలుకొన్న ఆలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ తనయుడు యువనేత గిరిమల్లేష్ గౌడ కమ్మరచేడు గ్రామానికి చేరుకొని ఎర్రప్పగారి ఈరన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈరన్న వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాధించాలని కోరుతూ ఈ కుటుంబాన్ని టీడీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల ఎర్రప్పగారి ఈరన్న కుమారులు బాలరాజు, మోహన్, సుధాకర్, పరమేష్, శ్రీరాములు, చంద్ర, మరియు టీడీపీ నాయకులు కమ్మరచేడు దేవేంద్రప్ప, బీవీజీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో వాలంటీర్ వ్యవస్థ తెచ్చిన ఘనత జగన్ దే....వై.సాయిప్రసాద్ రెడ్డీ

**ఆదోని, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**



ఆదోని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.సాయి ప్రసాద్ రెడ్డి తన ప్రచారంలో భాగంగా ఈ రోజు ఉదయం బైచిగేరి శ్రీ శ్రీ సాయిబాబా ఆలయం కి వెళ్లి దేవుని దర్శనం పూజలు చేసుకొని మళ్ళీ మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గెలిపించుకోవాలని వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బైచిగేరీ గ్రామం నుండి ప్రచారం కొనసాగిస్తూ ప్రజలతో మమేకమై దేశంలో మొట్ట మొదటిసారిగా వాలంటీర్ వ్యవస్థ తెచ్చిన ఘనత మన జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని ఐతే మన కు ఇచ్చే పథకాలు అలాగే కొనసాగాలంటే మనం అందరు తప్పకుండా జగన్ ని సీఎం గా గెలిపెంచకుందము అని టీడీపీ బిజెపి జనసేనా ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే ఈ పథకాలు ఉండవు అని ప్రజలతో మమేకమై ప్రచారం కొనసాగిస్తూ వచ్చారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ఎమ్మెల్యే అభ్యర్థి వై.సాయిప్రసాద్ రెడ్డీ కి స్వాగతం పలికారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# అవినీతి అనకొండ ఎమ్మెల్యేలను ఓడించి ఇంటికి పంపిద్దాం- మీనాక్షి నాయుడు







**ఆదోని, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం రోజు ఆదోని రోషన్ గార్డెన్ లో బీజేపీ, టిడిపి, జనసేన సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి అయిన పార్థసారథి మాట్లాడుతూ ఆదోని లో అభివృది కావాలి అంటే మార్పు రావాలి అని పిలుపు నిచ్చారు. ఆదోనిలో త్రాగటానికి నీళ్లు, హాస్పిటల్లో సరైన వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రజల పైన చాలా వివక్ష చూపారని ఎక్కడ చూసినా అవినీతి ఆరోపణలు భూ కబ్జాలు, సెట్టిల్మెంట్లు బెదిరిపులు ఆదోనిలో ఎక్కువ గా ఉన్నాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ.. ప్రజలు ఎన్ని రోజులు ఈ బాధలు అనుభవిస్తారు అని ఓటు తో డిపాజిట్ కూడా రాకుండా చేసి ఈ అవినీతి అనకొండ ఎమ్మెల్యే నీ ఇంటికి పంపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో టిడిపి జనసేనా బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధంతో జగన్ లక్ష కోట్లు లూటీ

**నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి**

**నంద్యాల, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

మద్యపాన నిషేధం పేరుతో జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారు. కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళసూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డి అని నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్.శబరి ఆరోపించారు. శుక్రవారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో బైరెడ్డి శబరి మాట్లాడుతూ... జే బ్రాండ్ల తో దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలకు వైసీపీ నాయకులు తరలించారని ఆరోపించారు. మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారని, 2020 లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5 % మంది మద్యం సేవిస్తున్నారని తేలిందని, 2021లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో కూడా ఏపీలో దాదాపు 31.4 % మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యిందన్నారు. మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్ రెడ్డి నేటికీ ఒక్క డీ- అడిక్షన్ సెంటర్ ని కూడా ప్రారంభించలేదని, ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవన్నారు. మద్యం మాఫియా ద్వారా "జె గ్యాంగ్ " లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసిందని, జగన్ రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేధించారని విమర్శలు చేశారు. జగన్ హయాంలో మద్యం బ్లాక్ మా ర్కెట్ లో విచ్చలవిడిగా సరఫరా అవుతోందని, మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలిపోతుందని ఆరోపించారు. జగన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డి మద్యం వ్యాపారంలో ఆరితేరి పోయారని, ఆయన రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలను నియంత్రిస్తున్నారని, ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి కనుసన్నలోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని బైరెడ్డి శబరి దుయ్యబడ్డారు. ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరాకు ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి ప్రణాళికలు రచించారని, ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డిని విధుల నుంచి తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా 9 నవంబర్ 2021 న రాత్రికి రాత్రే 312, 313 జీవోలను తీసుకుని వచ్చారని, మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్ రెడ్డి మరో ఇరవై ఏళ్లకు తాకట్టు పెట్టాడని ఆమె విమర్శించారు. వచ్చే 20 ఏళ్ల వరకు మద్యపాన నిషేధం అమలు కాకుండా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని, జాతీయ, ఆర్ అండ్ బీ రహదారులకు సమీపంలో మద్యం దుకాణాలు ఉండకూడదనే సుప్రీం కోర్టు ఉత్తర్వులను కూడా జగన్ ప్రభుత్వం భేఖాతరు చేసిందని, జగన్ రెడ్డి జే బ్రాండ్ కారణంగా జంగారెడ్డి గూడెంలో 25 మంది మరణించారని ఆమె గుర్తు చేశారు.. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి, జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యమని బైరెడ్డి శబరి అన్నారు.



# సమస్యలను ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిష్కరిస్తాం : గౌరు చరిత రెడ్డి

**గడివేముల, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ప్రచారం లో భాగంగా గడివేముల మండలం తిరుపాడు గ్రామం లో పర్యటించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తిరుపాడు గ్రామం లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిష్కరిస్తామని పేర్కొన్నారు. భూ బకాసురుల కబంధహస్తాల నుంచి పాణ్యంను కాపాడుతానని మాట ఇచ్చారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును మంచి కోసం వినియోగించాలని.. అభివృద్ధి కావాలి అంటే టీడీపీ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అందరూ తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకే వేసి గెలిపించాల్సిందిగా కోరుకున్నారు.







## ఆలూరులో టిడిపికి భారీ షాక్



**ఆలూరు, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం రోజు కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆలూరు టిడిపికి భారీ షాక్ తగిలింది. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం దూళిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస చేసిన క్యాంపులో ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ఆధ్వర్యంలో మాజీ ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం మల్లికార్జున చౌదరి వర్గం మాజీ, ఎమ్మెల్సీమసాలా పద్మజ వర్గం, కురువ శశికళ వర్గం జగనన్న చేతుల మీదుగా వైకుంఠం మల్లికార్జున చౌదరి కి కండువా కప్పి ఆహ్వానించారు. జగనన్న మాట్లాడుతూ... మీరు పార్టీ కోసం పని చేయండి మీకు తగిన న్యాయం నేను చేస్తా అని ఆలూరు నియోజకవర్గం నుంచి విరిపాక్షి గెలవాలి ఆలూరులో వైసీపీ జెండా ఎగరాలని తెలపడం జరిగింది. వైకుంఠం మల్లికార్జున చౌదరి మాట్లాడుతూ.. నేను 30 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ కోసం పనిచేశా కానీ పార్టీ కనీసం మాకు విలువ ఇవ్వని, గుర్తించలేని, మా విశ్వసనీయతని దెబ్బతీసే పార్టీలో మేము ఉండలేమని అందుకే టిడిపి వదిలి జగనన్న సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగిందని. నా శక్తివంచన లేకుండా వైస్సార్ పార్టీ కోసం పనిచేసి విరుపాక్షి ని గెలిపించుకుంటామని శపదం చేయడం జరిగింది. అదేవిధంగా మసాలా పద్మజ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో ఎస్సీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎస్సీలకు ప్రాధాన్యత ఇవ్వలేని పార్టీలో మేముండలేమని అందుకే జగనన్న సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కురువ శశికళ మాట్లాడుతూ... నేను ఈరోజు ప్రధానంగా వైఎస్ఆర్ పార్టీలు చేయడానికి కారణం కురువులకు తగిన ప్రాధాన్యత గుర్తింపు జగనన్న అయితేనే ఇస్తారని నమ్ముతూ విరుపాక్షి ని గెలిపించుకుంటామని వైయస్సార్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

**పార్టీలో చేరిన వారి వివరాలు...**-వైకుంఠం మల్లికార్జున చౌదరి (ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జి), మసాలా పద్మజ (మాజీ ఎమ్మెల్సీ), శశికళ( కురువ సంఘం నాయకురాలు), కృష్ణమోహన్ (కురువ సంఘం నాయకుడు), రాఘవేంద్ర (మాజీ జెడ్పిటిసి), రేగుల రమణ(మాజీ జెడ్పిటిసి), గజ్జెల్లి సిద్ధప్ప(మాజీ ఎంపీపీ), భీమ లింగప్ప చౌదరి(మాజీ ఎంపీపీ) ఇలా పలువురు నాయకులు టిడిపిని వీడి వైసీపీ లో చేరారు.

## వైసిపి నాయకులు మృతి... నివాళు లర్పించిన శాప్ చైర్మన్




**నంద్యాల/పగిడ్యాల, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**

వైసిపి నాయకులు మరియు యాదవ్ సంగానికి పెద్దలు మేకల వేణుగోపాల్ యాదవ్ గుండె పోటుతో అకాల మరణం చేదడంతో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి అకాల మరణం నందికొట్కూరు నియోజకవర్గ యాదవులకు తీరని దుఃఖాన్ని కలిగించింది. వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ప్రఘాడ సంతాపం తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నంద్యాల/రుద్రవరం, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-**



నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల విద్యుత్ వినియోగదారులకు %డ% ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా 13-04-2024 వ తేదీన రెండవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కలదు కావున ఉదయం 08-00 గంటల నుండి మధ్యాహ్నం 02-00 గంటల వరకు సప్లై ఉండదు కావున గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుచున్నాము. అలాగే త్రీ ఫేస్ సప్లై టైం ని కూడ మార్చడం జరిగిందన్నారు. సమయాలు : 00-00 టు 08-00 గంటల వరకు వ్యవసాయానికి త్రీ ఫ్లస్ విద్యుత్ సౌకర్యం ఉంటుందన్నారు. కావున రైతులు వినియోగదారులు ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । ఏప్రిల్ । 13 । 2024



# ఓటు వేయడం మీ హక్కే కాదు, మీ బాధ్యత కూడా













- ఓటు అనే రెండక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తుంది
- ప్రజాస్వామ్యానికి ఓటే పునాది
- జిల్లా కలెక్టర్ డా జి.సృజన

కర్నూలు, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-

జిల్లా ప్రజలందరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, ఓటు అనే రెండక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తుందని, ఓటు వేయడం మీ హక్కు మాత్రమే కాదని, మీ బాధ్యత కూడా అని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణంలో కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కర్నూలు రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీప్ కార్యకలాపాలలో భాగంగా "నేను తప్పక ఓటు వేస్తాను" అనే స్లోగన్ తో పాటు "మోడల్ ఈవిఎమ్" ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందని, అటువంటి ఓటు హక్కును జిల్లా ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి తెలిసిన ప్రజలు ఇంట్లో కూర్చుంటే ఏమి తెలియని వాళ్ళు రాజ్యం ఏలుతారని, అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలన్నారు. తొలుత కలెక్టర్ "నేను ఓటు వేస్తాను అనే ప్రతిజ్ఞ" కు సంబంధించిన సిగ్నేచర్ క్యాంపెయిన్ బోర్డ్ ను ఆవిష్కరించి సంతకం చేశారు..అక్కడే ఏర్పాటు చేసిన ఫోటో బోర్డు లో నేను ఓటరుగా గర్విస్తున్నాను అనే స్టాండ్ దగ్గర కలెక్టర్ ఫోటో దిగారు. తదనంతరం "%× ఎశీవ ఖీశీతీ ాబతీవ%" అనే ఎయిర్ బెలూన్ ను జిల్లా ఎస్పీతో కలిసి కలెక్టర్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు ఓటు వేయడమంటే
# మంచిని కొనసాగించడమే





- ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి చేసి చూపా
- లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించా
- 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశా
- ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మా జగన్ అధికారంలోకి రావాలి
- ఇవి చంద్రబాబు మోసాలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం
- అబద్ధాల బుర్రకథలతో ఆ ముగ్గురూ వస్తున్నారు..తస్మాత్ జాగ్రత్త
- గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ సభ వద్ద సీఎం జగన్

గుంటూరు, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని పేర్కొన్నారు. 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మా జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 13వ రోజు గుంటూరు జిల్లాలో సాగుతోంది. ఏటుకూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తుందన్నారు. ఈ మహాజన సముద్రం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ.. 99 శాతం హామీలు అమలు చేశామని చెప్పారు. 58 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని కొనసాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకు జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధం అని పేర్కొన్నారు. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా అంటూ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ.. అందరూ అబద్దాలు బుర్రకథలుగా చెబుతున్నారు. ఇదే కూటమి.. 2014లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. రంగు రంగుల మేనిఫెస్టీ ఇంటింటికి పంచి.. హామీలు తుంగలో తొక్కింది కూటమియేనని దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని హెచ్చరించారు. అలాగే చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోవాలని మీరు నిర్ణయం తీసుకున్నట్లేని కూడా హెచ్చరించారు. అదే ముగ్గురు మళ్లీ వస్తున్నారు.. ప్రజలారా జాగ్రత్త అంటూ ప్రసంగం కొనసాగించారు. సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తామని బాబు చెప్పారు.. కానీ జరిగిందా? అన్నారు. ప్రతి గ్రామానికి ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అన్నారు.. కానీ ఏర్పాటు చేశారా?అన్నారు. ఇంటింటికీ ఉద్యోగం, నిరుద్యోగ భృతి అన్నారు..కానీ చేశారా? అని అడిగారు. ప్రతీ జిల్లాలో హైటెక్ సిటీ కడతానన్నారు.. కానీ కట్టారా? రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? అని నిలదీశారు. పొదుపు సంఘాల రుణాలురద్దు చేస్తానన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు. ఇచ్చాడా? 10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు.. చేశాడా? మళ్లీ అదే ముగ్గురు..కొత్త హామీలతో వస్తున్నారు జాగ్రత్త అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నారు నమ్మొద్దు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీరు నా స్టార్ క్యాంపెయినర్లు మీరే. ఇంటింటికి వెళ్లి బాబు మోసాలను వివరించండి. పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న రావాలని చెప్పండి. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలంటే జగనన్న రావాలి. జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమేనని పిలుపునిచ్చారు.

## ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- డీఎస్పీ శర్ఫుద్దిన్
- రౌడీ షీటర్ లకు కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు



శిరివెళ్ల, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-

సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అందరూ ఎన్నికల నియామవళికి అనుగుణంగా నడుచుకోవాలని డీఎస్పీ శర్ఫుద్ధిన్, సీఐ చంద్రబాబు, ఎస్ఐ సురేష్ సూచించారు. శుక్రవారం వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్ లకు, అనుమానాస్పద వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇప్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ల్లర్లు, గొడవలకు పాల్పడినా అలాంటివారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు, పోలీసుశాఖ చర్యలు తీసుకుందన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. రౌడీ షీటర్ లు పద్ధతి మార్చుకుని బతకాలన్నారు. అల్లర్లు, గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు.

## నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం



దేవనకొండ, ఏప్రిల్ 12 (పీపుల్స్ మోటివేషన్):-

తెలుగుదేశం పార్టీ మండల విస్తృత సమావేశం శనివారం జరుగుతుందని టిడిపి పట్టణ కార్యదర్శి మస్తాన్, కుక్కల తిమ్మయ్య, డిష్ సుభాన్, నగిరి బాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీరంగ కళ్యాణం మండపం నందు సమావేశం నిర్వహిస్తామన్నారు. బిజెపి జనసేన పార్టీలు బలపరుస్తున్న టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్, జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వెంకప్ప హాజరవుతారని.పార్టీలోని టిడిపి,బిజెపి, జనసేన కార్యకర్తలు వివిధ కమిటీల అధ్యక్షులు, సభ్యులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## రాజధానిపై వైకాపా మూడు ముక్కలాట

- ఓటేసిన వారిని కాటేసే రకం జగన్
- వైకాపాలో నష్టపోయింది ఎక్కవగా ఎస్సీలే
- కొల్లూరు ప్రచార సభలో చంద్రబాబు విమర్శలు

బాపట్ల, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని సీఎం.. మూడు రాజధానులు కడతారా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటు వేసిన వారినే కాటేసే రకం.. జగన్ అని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కువ నష్టపోయింది ఎస్సీలేనన్నారు. దళితుల కోసం పెట్టిన 25 కార్యక్రమాలను రద్దు చేసి, వారిని అన్ని రకాలుగా మోసం చేశారని మండిపడ్డారు. 'ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళు ్తన్నారు. అమరావతి పూర్తయితే ఇక్కడే అందరికీ ఉపాధి దొరికేది. ఈ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును ఎంత పూర్తి చేశారు? డయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్, గైడ్ బండ్ పోయాయి. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగింది. నాసిరకం మద్యం తాగి అనేకమంది ప్రాణాలు పోతున్నాయి. నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయి. వైకాపా అరాచకాలపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎన్డీయే అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## ఇంటికోసం తెచ్చిన ఇసుకలో శవం

- అవాక్కయిన కూలీలు..పోలీసులకు ఫిర్యాదు
- ఎపిలో వెలుగు చూసిన అరుదైన ఘటన

**బాపట్ల, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక మాఫియా ఇష్టారీతన వ్యవహరిస్తోందని రుజువు చేసే మరో ఘటన వెలుగుచూసింది. శ్మశానాలను కూడా వదలకుండా తవ్వేస్తున్నారు. బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలెంలో ఇంటి నిర్మాణం కోసం ఇసుక తెప్పించుకుంటే.. అందులో శవం బయటపడింది. ఘటనపై ఆ ఇంటి యజమానురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. పద్మనాభంపేటలో నివాసముంటున్న కాగితాల లక్ష్మి నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టారు. బేస్ మట్టం పూడ్చేందుకు స్థానిక వ్యాపారులతో మాట్లాడి ట్రాక్టర్లతో ఇసుక తోలించారు. ఇంటి పని కోసం వచ్చిన కూలీలు బేస్ మట్టాన్ని నింపేందుకు ఇసుక తీస్తుండగా అందులో ఓ వ్యక్తి శవం బయటపడింది. దాంతో భయాందోళనకు గురైన కూలీలు విషయాన్ని ఇంటి యజమానికి తెలియజేశారు. ఇంటి యజమాని లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇసుకలో బయటపడ్డ మృతదేహాన్ని రెండు రోజుల క్రితం పూడ్చిపెట్టి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. జేసీబీతో ఇసుక తవ్వే క్రమంలో తల ఊడిపోయి ఉంటుందని, అందుకే మొండెం మాత్రమే మిగిలిందని పోలీసులు అనుమానిస్తున్నారు. చీరాల రూరల్ సీఐ సత్యనారాయణ ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. మృతదేహం ఎక్కడిది..? ఇసుక ఎక్కడ నుంచి తరలించారు..? ఇసుకలో మృతదేహం ఎలా వచ్చింది..? అసలు ఏం జరిగి ఉంటుంది..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## ఫరీద్ కోట బరిలో ఇందిర హంతకుడి తనయుడు

- ఎంపిగా పోటీ చేస్తున్న బియాంత్ సింగ్ కొడుకు

**చండీఘడ్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి సరబ్‌జిత్ సింగ్ స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగారు. అతడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీని హత్య చేసిన బియాంత్ సింగ్ కుమారుడు. అయితే ఈ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా నటుడు కరంజిత్ అన్మోల్, బీజేపీ నుంచి గాయకుడు హన్స్ రాజ్ బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఈ లోక్ సభ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొంది. ఇక 2004 లోక్‌సభ ఎన్నికల్లో సరబ్ జిత్ సింగ్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2007లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో బహదౌర్ స్థానం నుంచి బరిలో దిగి ఓడిపోయారు. అలాగే 2014లో ఫతేగడ్ సాహేబ్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైయ్యారు. అయితే అతడి తల్లి బిమల్ కౌర్ 1989లో రోపర్ లోక్‌సభ స్థానం నుంచి ఘన విజయం సాధించారు. 1984, అక్టోబర్ 31న నాటి ప్రధాని ఇందిరాగాంధీని న్యూఢిల్లీలోని ఆమె నివాసంలోనే.. అంగరక్షలు బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఆ బియాంత్ సింగ్ కుమారుడే ఈ సరబ్‌జిత్ సింగ్. పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు జూన్ 1వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.

## 17న శ్రీరామనవమి శోభాయాత్ర

- అధికారులతో సమీక్షించిన సిపి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

అందరూ కలిసి పనిచేస్తే ఈ నెల 17వ తేదీన శ్రీరామనవమి శోభాయాత్ర విజయవంతం అవుతుందని హైదరాబాద్ నగర సీపీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యాత్ర నిర్వహణపై పోలీసులు, వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జరిగిన పొరపాట్లను ఈసారి పునరావృతం కానివ్వొద్దని సూచించారు. వేడుకల సమయంలో నగరంలో మత సామరస్యం వెల్లివిరిస్తుందని చెప్పారు.సమయం తక్కువగా ఉందని.. అధికారులు సెలవు రోజుల్లో కూడా పని చేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు. తాగు నీరు, డ్రైనేజీ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లపై చెత్త ఉండకుండా చూడాలన్నారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బోనాలు, గణెళిశ్ ఉత్సవాలు, విజయదశమి పండగల నిర్వహణలో హైదరాబాద్‌ను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. వీలైనంత త్వరగా శోభాయాత్ర ప్రారంభించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు.

## చంపితే సింహాన్నే చంపుతా

- రజత్ శర్మ అదాలత్‌లో రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

తాను పిల్లులను, కుక్కలను చంపనని, చంపితే సింహాన్నే చంపుతానని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండియా టివిలో నిర్వహించే ఫేమస్ టాక్ షో 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఢిల్లీకి వెళ్లిన ఆయన ఈ కార్యక్రమంలో పలు విషయాలను పంచుకున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను సిఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. కెసిఆర్ సర్కారు మిమ్మల్ని జైలులో వేసినందుకు రివేంజ్ తీసుకుంటున్నారా అని 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో యాంకర్ రజత్ శర్మ అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్ బదులిస్తూ రివేంజ్ ఇంకా స్టార్టే కాలేదని సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్‌ఎస్ నేతలు తరచూ అంటున్నారు సింహం లోపల ఉంది, బయటకు వస్తుంది అప్పుడు చూడండి అంటున్నారుగా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా, రమ్మనండి పిస్టోల్‌తో రెడీగా ఉన్నాం, ఒక్క తూటాతో అయిపోతుందని సిఎం రేవంత్ ఘాటుగా రిప్లై ఇచ్చారు.

# ఓవైపు మండుటెండలు.. మరోవైపు అక్కడక్కడా జల్లులు

- గుంటూరు జిల్లాలో ఈదురుగాలులతో వర్షం జల్లు

**గుంటూరు, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు ఎండలు మండిపోతుంటే.. మరోవైపు అక్కడక్కడ వర్షాలు కూడా పడుతుండడంతో విచిత్ర వాతావరణం నెలకొంది. వచ్చే నెలలో 50 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ నిపుణుల హెచ్చరికలు ఓవైపు. పగలంతా మాడు పగిలే ఎండ. సాయంత్రం ఉన్నట్లుండి పడే వర్షం...భిన్నంగా ఉంది. ఇదేం వాతావరణం బాబోయ్ అంటూ జనాలు వ్యాఖ్యానిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అసాధారణ ఉష్ణోగ్రతలు అరుదుగా నమోదవుతున్నాయి. వేసవిలో రికార్డయ్యే ఈ ఉష్ణోగ్రతలు భయం గొలుపుతున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఏప్రిల్ ఆరంభంలోనే మే నెలను తలపించే వడగాడ్పులు, తీవ్ర వడగాడ్పులు వీస్తున్నాయి. మే నెలలో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలకు మించి నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సీఎం సభా ప్రాంగణమైన ఏటూకూరు బైపాస్ దగ్గర ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. రెండ్రోజుల పాటు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరించింది. నేడు 57 మండలాల్లో, రేపు 9 మండలాల్లో తీవ్రవడగాల్పులు , 111 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారి కూర్మనాథ్ తెలిపారు. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ నెల రోజులు ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే చాన్స్ ఉందంటున్నారు అధికారులు. ఇక ఏపీలో నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో జల్లులతో కూడిన వర్షాలు కురుస్తాయంటున్నారు విశాఖ వాతావరణ శాఖ అధికారులు. రాయలసీమ లో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని, దక్షిణ కోస్తాలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందంటున్నారు. కొన్ని జిల్లాల్లో మధ్యాహ్నం వరకు ఎండగా ఉండి, సాయంత్రానికి వాతావరణం చల్లబడుతుందంటున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఏర్పడ్డ ఉపరితల ద్రోణితో పాటు ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న గాలులే దీనికి కారణమంటున్నారు. ఈ ఏడాది రుతుపవనాలు ఆశాజనకంగా ఉంటాయని చెబుతున్నారు. మరోవైపు తెలంగాణలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. రాబోయే ఐదు రోజుల పాటు ఉత్తర తెలంగాణ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. వాతావరణం చల్లబడడంతో తెలంగాణలో సాధారణం కంటే ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. ఇక రాగల 24 గంటల పాటు హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్ష సూచన ఉందంటున్నారు.

## షర్మిల కడప పర్యటనలో ఉద్రిక్తత

- అడ్డుకునే ప్రయత్నం చేసిన వైకాపా
- పోలీసులు రావడంతో సద్దుమణిగిన వ్యవహారం
- దమ్ముంటే తనతో చర్చకు రావాలన్న షర్మిల



**కడప, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల ప్రచారంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళ్తున్నారు. కడప లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దిగడంతో ఆ నియోజకవర్గంపై ఎక్కువగా దృష్టిసారించారు. కడప లోక్ సభ నియోజకవర్గంలో పర్యటిస్తూ జనంలోకి వెళుతున్నారు. అధికార వైసీపీ నేతలకు షర్మిల పర్యటన మింగుడు పడడం లేదు. షర్మిల శుక్రవారం నాడు లింగాల మండలానికి రాగానే అడ్డుకునే ప్రయత్నం చేశారు. షర్మిల పర్యటనను అడ్డుకోవాలని చూశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని చెదరగొట్టారు. అల్లరి చేసే వాళ్లు పులివెందుల రండి. పూల అంగళ్ళ వద్ద పంచాయితీ పెడదాం. వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం అని షర్మిల సవాల్ చేశారు. వైసీపీ శ్రేణుల తీరును షర్మిల తప్పుపట్టారు. 'అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగిన అవినాష్ రెడ్డికి ఓటమి భయం ఉంది. తన పర్యటనకు అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను తీసివేస్తున్నారు. ఒకప్పుడు జగన్‌కి చెల్లెను కాను బిడ్డను.. సీఎం అయిన తర్వాత ఆ బంధం తెగింది. బాబాయిని చంపిన వాళ్ళను పక్కన పెట్టుకున్నారు. మళ్ళీ టిక్కెట్ ఇచ్చారు అని' షర్మిల మండిపడ్డారు. అవినాష్ రెడ్డి అంటే ఇదివరకు కోపం లేదు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని సీబీఐ హంతకుడని తేల్చింది. ఆధారాలు బయట పెట్టింది. హత్యకు పెద్ద ఎత్తున లావాదేవీలు నడిచాయి. అవినాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారు. హంతకులకు జగన్ అండగా నిలబడ్డారు. అందుకే కడప ఎంపీగా బరిలోకి దిగా. న్యాయం, ధర్మం ఒక వైపు, అన్యాయం, హంతకులు మరో వైపు ఉన్నారని షర్మిల స్పష్టం చేశారు.



## రాజ్యాంగాన్ని మార్చే బిజెపికి బుద్ధి చెప్పాలి

- మెదక్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సునీతలా లక్ష్మారెడ్డి

**మెదక్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

బీజేపీ అధికారంలోకి వొస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తా అంటున్నారని, అలాంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కౌడిపల్లిలో జరిగిన కౌడిపల్లి, చిలిపిచెడ్, కుల్చారం మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలసి పాల్గొన్నారు. మెదక్ గడ్డ కేసీఆర్ అడ్డా అని, ఎవరు అడ్డొచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. దేవుని మీద రాజకీయం చేయడం బీజేపీకే చెల్లిందని విమర్శించారు. . రఘునందన్ రావు మాయ మాటలు నమ్మని దుబ్బాక ప్రజలు చిత్తుగా ఓడించారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారంటీలు బుట్ట దాఖలు అయ్యాయని, కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. కౌడిపల్లి మండలంలో పార్టీ శ్రేణులకు కొదువ లేదని, మీకు అండగా నిలుస్తామన్నారు. పార్టీని వీడి పోయే వారు పోతారని, ఉన్నవాళ్లే నిజమైన కార్యకర్తలలని పేర్కొన్నారు. తాను పార్టీ మారుతారని దుష్ప్రచారం చేస్తున్నారని, కేసీఆర్ అడుగులో అడుగై ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. వెంకట్రామరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## తనేంటో ప్రజలకు బాగా తెలుసు

- మా కటుఉంబంలోనూ చిచ్చురేపారు
- కడపి ఎంపి అభ్యర్థి అవినాశ్ రెడ్డి ఆవేదన

**కడప, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :**

తనేంటో తన మనస్తత్వం ఏంటో ప్రజలకు తెలుసని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలో వైఎస్ఆర్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన బలిజ సంఘం ఆత్మీయ సమావేశంలో అవినాష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. 'మూడేళ్లుగా తనను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. అయినా చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో ఉన్నాను. మా కుటుంబంలో కూడా చీలికలు తెచ్చారు. మాపై ఎంత ద్వేషంతో మాట్లాడుతున్నారో చూడండి. వైఎస్ అవినాష్‌రెడ్డి ఎలాంటి వాడో ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసు. మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారు.అయినా చెక్కుచెదరని ఆత్మ విశ్వాసంతో ఉన్నాం. ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి. అయినా నేను ప్రజల్లోనే ఉంటా.. ప్రజల కోసం పని చేస్తా. బలిజలకు 31 ఎమ్మెల్యే 5 ఎంపీ సీట్లు ఇచ్చిన పార్టీ వైఎస్ఆర్‌సీపీ. బలిజలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ మనది. గడచిన 16 నెలలుగా వర్షాలు పడకపోయినా గండికోట, చిత్రావతి, పైడిపాలెం ప్రాజెక్టులను నింపడం వల్లే ప్రస్తుతం రైతులకు సాగునీటికి, ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేదు. గతంలో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్క హామీని విస్మరించింది. చంద్రబాబు నాయుడికి ధైర్యం సరిపోక మళ్లీ కూటమిగా వచ్చి 2014 లో ఇచ్చిన అబద్ధపు హామీలను మళ్లీ ఇస్తున్నారు. అధికారం కోసం చంద్రబాబు దిగజారిపోతున్నారు' అని అవినాష్‌రెడ్డి అన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । ఏప్రిల్ । 13 । 2024

జనరల్ న్యూస్ 07

# కాంగ్రెస్‌తో సిపిం పొత్తు ఖరారు

- పలు అసెంబ్లీ సీట్లలో అభ్యర్థుల వెల్లడి
- ఇరుపార్టీలు కలసి పోటీ చేయాలని నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. అధికార వైసీపీని గద్దె దించి రాక్షస పాలనను అంతమొందించాలనే లక్ష్యంతో టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు ఇప్పటికే కూటమిగా జట్టు కట్టాయి. ఈ క్రమంలో ఏపీలో కాంగ్రెస్, వామపక్ష పార్టీల మధ్య పొత్తు కుదిరింది. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధపడిన స్థితిలో వామపక్షాలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాయి. పొత్తులో భాగంగా సీపీఎం తరపున ఒక ఎంపీ, 8 మంది ఎమ్మెల్యేలు పోటీ చేసేందుకు కాంగ్రెస్ తో ఒప్పందం కుదిరింది. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య, రంపచోడవరం కు లోతా రామారావు, నెల్లూరు సిటీకి మూలం రమేష్, కురుపాం (ఎస్టీ)కి మండంగి రమణ, గాజువాక నుంచి మరడాన జగ్గునాయుడు, విజయవాడ సెంట్రల్ కు చిగురుపాటి బాబురావు, గన్నవరం నుంచి కళ్లం వెంకటేశ్వరరావు, మంగళగిరికి జొన్నా శివశంకర్ పోటీ చేస్తుండగా పాణ్యం స్థానాన్ని పెండింగ్ లో ఉంచారు. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య బరిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం పోరాడేది తమ పార్టీ మాత్రమేనని ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తామంతా కలిసి పోరాటం చేస్తామని వెల్లడించారు. ప్రత్యేక హోదా విషయంలో వైఎస్ జగన్, చంద్రబాబు ఇద్దరూ విఫలమయ్యారని ఘాటుగా విమర్శించారు. ఈ క్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తుది జాబితాను ప్రకటించింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. సిపిఐ(యం) రాష్ట్ర కమిటి సమావేశం వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. దీనికి పోలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరయ్యారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి దాని మిత్ర పక్షాలైన టిడిపి, జనసేనలను, బిజెపికి కొమ్ముకాస్తున్న నిరంకుశ వైసిపిని ఓడిరచడానికి ఇండియా వేదిక పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చేసుకొని ఉమ్మడిగా పోటీ చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ చేసిన నిర్ణయం మేరకు సిపిఐ, కాంగ్రెసు పార్టీలతో చర్చల అనంతరం జరిగిన ఒప్పందం ప్రకారం ఆయా స్థానాలలో పోటీ చేయాలని రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించిందని పేర్కొన్నారు. ుూష్ట్రంలో ప్రధానమైన రెండు పార్టీలు, కూటములు బిజేపీకి లొంగిపోయిన నేపథ్యంలో ప్రధానమైన ఆ రాజకీయ కర్తవ్య నిర్వహణలో ఇండియా వేదిక పార్టీలు ఐక్యంగా సర్దుబాటు చేసుకొని పోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని తెలిపారు. గతంలో సిపియం పది అసెంబ్లీ స్థానాలు ప్రకటించినప్పటికీ రాజకీయ ఆవశ్యకత రీత్యా కాంగ్రెసుతో పై ఒప్పందం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాపితంగా సిపిఐ(యం) శ్రేణులు ఇండియా వేదిక పార్టీలైన సిపిఐ(యం), సిపిఐ, కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రజానీకం ఓట్లు వేసి గెలిపించాలని వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# పకడ్బందీగా ఈవీఎం ర్యాండమైజేషన్

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహణ
- వివరాలువెల్లడించిన జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



విజయవాడ, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

శాస్త్రీయంగా పకడ్బందీ ప్రణాళికతో తొలి విడత ఈవీఎం ర్యాండమైజేషన్ పక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన తొలి విడత ర్యాండమైజేషన్ పక్రియకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి హాజరయ్యారు. తొలుత కలెక్టర్ డిల్లీరావు.. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎన్నికల నిర్వహణలో భాగమైన ఈవీఎం ర్యాండమైజేషన్ పక్రియ గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తిరువూరు నియోజకవర్గంలో 234 పోలింగ్ స్టేషన్లు, విజయవాడ పశ్చిమలో 253, విజయవాడ సెంట్రల్‌లో 257 పోలింగ్ స్టేషన్లతో పాటు 10 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు, మైలవరంలో 295 పోలింగ్ స్టేషన్లతో పాటు ఒక ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్, నందిగామలో 222, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 222 పోలింగ్ స్టేషన్లు మొత్తం 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. అదే విధంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి 2,151 కంట్రోల్ యూనిట్లు, 2,151 బ్యాలెట్ యూనిట్లు, 2,330 వీవీప్యాట్‌లు అవసరమని.. ఇదే స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంల అవసరం ఉందన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అదనపు యూనిట్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్లో ర్యాండమైజేషన్ పక్రియను విజయవంతంగా పూర్తిచేసిన అనంతరం ఈ డేటా ఆధారంగా గొల్లపూడిలోని ఈవీఎం గోదాము వద్ద ఈవీఎంలను నియోజకవర్గాలకు అందించే పక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ర్యాండమైజేషన్ డేటా ఆధారంగా పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లతో పాటు వీవీప్యాట్‌లను అందించే పక్రియ సజావుగా సాగుతోందని తెలిపారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా, ఒక నియోజకవర్గానికి వెళ్లాల్సిన ఈవీఎం వేరే నియోజకవర్గానికి వెళ్లిందనే దానికి ఆస్కారం లేకుండా రిటర్నింగ్ అధికారులు, సహాయ సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కోడ్ స్కానింగ్, యూనిట్లను బాక్సులో ఉంచడం తదితర పనులన్నీక్రమపద్ధతిలో జరుగుతున్నట్లు తెలిపారు. మామూలుగా అయితే ఈ పక్రియ జరగడానికి నాలుగైదు రోజుల పడుతుందని.. అయితే పకడ్బందీ సన్నద్ధత కారణంగా ఒకటిన్నర రోజుల్లోనే పూర్తవుతుందని వివరించారు. ఇక్కడి నుంచి అత్యంత భద్రత మధ్య తరలించే ఈవీఎంలను ఆయా నియోజకవర్గాల ఆర్‌వోల పరిధిలోని స్టాం÷-రగ్ రూమ్‌లలో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ పక్రియలో భాగస్వాములవుతున్న రాజకీయ పార్టీల ప్రతినిధుకుల ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో పీవోలు, ఏపీవోల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆర్‌వో బీహెచ్ భవానీ శంకర్, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఆర్‌వో కిరణ్మయి, నందిగామ ఆర్‌డీవో కె.మాధవి, తిరువూరు ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌వో జి.వెంకటేశ్వర్లు, ఈవీఎం నోడల్ అధికారి జి.మహేశ్వరరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వై.రామయ్య (టీడీపీ), ఎల్.శివరామ ప్రసాద్ (వైఎస్‌ఆర్‌సీపీ), పీవీ శ్రీహరి (బీజేపీ), డీవీ కృష్ణ (సీపీఐ-ఎం), షేక్ అబ్దుల్ సత్తార్ (వైఎస్‌ఆర్ సీపీ) తదితరులు హాజరయ్యారు. మొత్తం పక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.



## ఇప్పటి వరకు రూ.13,33,19,960
# నగదును సీజ్

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలో భాగంగా గత నెల 16 నుంచి జిల్లాలో ఇప్పటి వరకు రూ.13,33,19,960 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ తెలిపారు. వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల తనిఖీల్లో నగదుతో పాటు రూ.1,87,98,039ల విలువగల ఇతర వస్తువులు,19,902.7 లీటర్ల అక్రమ మద్యాన్ని సైతం పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 2,89,76,740, పోలీస్,ఐటి శాఖ ద్వారా రూ.10,27,63,530,ఎస్ ఎస్ టి బృందాల ద్వారా రూ.15,79,690- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇప్పటీ వరకు 153 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు 148 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై మొత్తం 312 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడంతోపాటు 205 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు, లైసెన్సు గల 2541 ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు రోనాల్ రోస్ తెలిపారు. గడిచిన 24 గంటల వ్యవధిలో వివిధ బృందాల తనిఖీలో రూ.1,40,900 నగదుతో పాటు రూ.66,603ల విలువైన వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 29.98 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని,ముగ్గురిపై కేసులు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 6 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, ఐదుగురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసినట్లు తెలిపారు. 29 లైసెన్స్‌డ్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రజాప్రతినిధులపై కేసుల వ్యవహారం

- వివరాలు ఇవ్వకపోవడంపై కోర్టులో కేసు
- అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడం పట్ల ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, అచ్చెన్నాయుడు నారాయణ అయ్యన్నపాత్రుడు, రామచంద్ర యాదవ్‌పై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. మార్చి ఒకటో తేదీన డీజీపీకి లేఖ రాసినప్పటికీ ఈరోజు వరకు వివరాలు ఇవ్వకపోవడంపై సీనియర్ న్యాయవాది దమ్మాల పాటి శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చంద్రబాబు పై కేసులకు సంబంధించి నేటి వరకు వివరాలు ఇవ్వలేదని కోర్టు దృష్టికి శ్రీనివాస్ తీసుకొచ్చారు. ఫాం7లో కేసుల వివరాలు తప్పనిసరిగా పొందుపరచాల్సిన అవసరం నామినేషన్ల నిబంధనలో ఉందని న్యాయవాదులు దమ్మాలపాటి, ఉమేష్ చంద్ర, వివి సతీష్ పేర్కొన్నారు. వివరాలు పేర్కొనకపోతే నామినేషన్లు తిరస్కరించే అవకాశం ఉందని కోర్టుకు లాయర్లు వివరించారు. ఈ సమాచారం మొత్తాన్ని ఇవ్వాలంటే ఎలా సాధ్యమవుతుందని, డీజీపీ కార్యాలయానికి ఇబ్బంది అవుతుందని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. గతంలో రఘురామకృష్ణరాజుపై ఉన్న కేసుల వివరాలను డీజీపీనే ఇచ్చారన్న విషయాన్ని ఈ సందర్భంగా లాయర్ ఉమేష్ చంద్ర గుర్తుచేశారు. కేసుల వివరాలు ఇవ్వడానికి ఉన్న ఇబ్బందులు ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. అవసరమైతే నలుగురు అధికారులను నియమించి వెంటనే కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. డీజీపీని అడిగి వివరాలు తెలపాలని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. ఈనెల 18 నుంచి నామినేషన్లు ప్రారంభమై 25తో ముగుస్తాయని, అందువల్ల వెంటనే వివరాలు ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను 16కు వాయిదా వేసింది.

# వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మారేపల్లి సుధీర్ కుమార్

- పార్టీ నేతలతో చర్చించి ఖరారు చేసిన కెసిఆర్

హైదరాబాద్, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో డీలా పడిన బీఆర్ఎస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో సీట్లు గెలుచుకుని పునర్ వైభవాన్ని చాటుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నో రోజులుగా నాన్చుతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి విషయంలో పార్టీ కీలక నిర్ణయం వెల్లడించింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను నియమిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఅర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా మాదిగ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా పార్టీకి విధేయుడిగా అధినేత తో కలిసి పని చేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు పార్టీ నేతలతో చర్చించిన అనంతరం సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ఖరారు చేశారు. కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా అనూహ్యంగా ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కేటీఆర్, హరీశ్‌రావు సేకరించి ఓ నిర్ణయానికి వచ్చారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ టికెట్ ను తాటి కొండ రాజయ్య కూడా ఆశించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు కూడా వెళ్లారు. రాజయ్యకు టికెట్ కన్ఫర్మ్ అని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో సుధీర్ కుమార్ ను కన్ఫర్మ్ చేసి ట్విస్ట్ ఇచ్చారు కేసీఆర్. వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి కడియం కావ్య పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి ఆరూరి రమేష్ పోటీచేస్తున్నారు.

# విలువలేని చోట ఉండలేకే కాంగ్రెస్‌లో చేరిక

- షర్మిలను సిఎం చేయడమే లక్ష్యం
- వైసీపీ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

చిత్తూరు, ఏప్రిల్12(పీపుల్స్ మోటివేషన్) :

విలువ లేని పార్టీలో ఇమడలేకే కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు పూతలపట్లు వైసీపీ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. రాజకీయ భవిష్యత్ ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీలోకి మళ్లీ చేరడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా బాగా పని చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరమని వాపోయారు. గతంలో పార్టీకి ద్రోహం చేసిన వారిని ఈరోజు పక్కన కూర్చుని పెట్టి టికెట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పూతలపుట్టులో నిర్వహించిన సిద్ధం సభకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అయిన తనకు ఆహ్వానం రాకపోవడం కలచివేసిందని వాపోయారు. రాబోయే రోజుల్లో వైఎస్. షర్మిలను ముఖ్యమంత్రిని చేయడమే తమ ధ్యేయమని ఎమ్మెస్ బాబు అన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో తన సత్తా చూపిస్తానని వైసీపీకి సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పూర్తి సహకారం అందుతుందని తెలిపారు. బంగారు పాళ్యంలో ఈనెల 15వ తేదీన పీసీసీ అధ్యక్షురాలు షర్మిల బస్సు యాత్ర ఉంటుందని ఎమ్మెస్ బాబు వెల్లడించారు. కాగా.. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పూతలపట్టులో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఎంఎస్ బాబుకు వైఎస్సార్‌సీపీ సీటు కేటాయించలేదు. ఆయనకు బదులుగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు టికెట్ ఇచ్చారు.. దీంతో ఎంఎస్ బాబు వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

శనివారం । ఏప్రిల్ । 13 । 2024

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation






## షారూఖ్‌తో కలిసి పనిచేయడమంటే ఇష్టం: ప్రియమణి

షారుక్‌ఖాన్‌తో కలిసి పని చేసే అవకాశం రావాలేగానీ ఏదైనా వదిలేయడానికి సిద్ధమంటోంది సీనియర్ నటి ప్రియమణి. గతంలో 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో.. '1 2 3 4 గెట్ ఆన్ ది డాన్స్‌ఫ్లోర్' పాటలో షారుక్‌తో ఆడిపాడిన ప్రియమణి 'జవాన్' చిత్రంలో ఓ ముఖ్య పాత్రలో నటించింది. ఇటీవలే 'మైదాన్'తో అలరించిన ఈమె ఓ వేడుకలో మీడియాతో మాట్లాడుతూ.. షారుక్‌తో మళ్లీ కలిసి నటించాలనుందని మనసులో మాట బయట పెట్టింది. 'ఒకవేళ షారుక్ నన్ను పిలిచి 'రేపే వచ్చేయ్.. నాతో కలిసి పని చేయాలి' అని చెబితే వెంటనే వెళ్లిపోతా. నా చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ వదిలేస్తా. ఆయనతో కలిసి పని చేయడమే నాకు అన్నింటికన్నా ముఖ్యం' అంటూ ఉత్సాహంగా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కీలక పాత్రలో తెరకెక్కుతున్న 'ది ఫ్యామిలీమ్యాన్ 3' వెబ్‌సిరీస్ చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానుంది.




## కార్తికేయ మూవీ.. భజే వాయువేగం



ఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించనున్న ఈ మూవీ కార్తికేయ ఎనిమిదవ సినిమాగా రానుంది. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ క్యాప్షన్ ఇచ్చి క్యూరియాసిటీ పెంచుతున్నారు మేకర్స్. ముందుగా ప్రకటించిన ప్రకారం టాలీవుడ్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేశ్ బాబు టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి భజే వాయు వేగం టైటిల్‌ను ఖరారు చేశారు. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్ బ్యాక్ డ్రాప్‌లో కారు, డబ్బును చూడొచ్చు. మొత్తానికి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్‌తో ఈ మూవీ ఉండబోతుందని అర్థమవుతోంది. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో స్పష్టత ఇవ్వనున్నాడు కార్తికేయ. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఈ మూవీకి ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.




## పుష్ప ది రూల్..ఆడియో రైట్స్ 60కోట్లు

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ సుకుమార్ డైరెక్షన్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్ చిత్రంలో బన్నీ పుష్పరాజ్‌గా మరోసారి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడని ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ టీ సిరీస్ దక్కించుకున్నట్టు తెలిసిందే. తాజాగా ఎంత మొత్తానికి రైట్స్ దక్కించుకున్నారనే అప్‌డేట్ సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భూషణ్ కుమార్ ఆడియో రైట్స్ కోసం ఏకంగా రూ.60 కోట్లు పెట్టాడని బీటౌన్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే ఇప్పటివరకు అల్లు అర్జున్ కెరీర్‌లో ఏ సినిమా అందుకోని అరుదైన ఫీట్ పుష్ప ది రూల్ ఖాతాలో చేరిపోయినట్టే. ఇక పుష్ప ది రూల్ మ్యూజిక్‌పై మూవీ లవర్స్‌లో ఏ స్థాయిలో క్రేజ్ ఉందో ఈ ఒక్క విషయంతో అర్థం చేసుకోవచ్చు. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ పుష్ప ఫ్రాంఛైజీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్? అందిస్తున్నాడని తెలిసిందే. మరి ఫస్ట్ పార్టుతో అదిరిపోయే ఆల్బమ్ అందించిన డీఎస్పీ మరి సీక్వెల్‌కు ఎలాంటి సాంగ్స్ రెడీ చేశాడని తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## వార్-2 కోసం ముంబై చేరిన ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ , బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వార్ 2 . తారక్ ఈ సినిమాతో హిందీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. వార్ 2 షూట్ కోసం తారక్ ముంబైలో ల్యాండ్ కాగా.. తారక్ తన హెయిర్‌స్టైల్‌ను కవర్ చేస్తూ టోపీని పెట్టుకున్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా మరో ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో వచ్చే మాస్ సాంగ్‌ను షూట్ చేయబోతున్నారట. అయాన్ ముఖర్జీ డిజైన్ చేసిన స్పెషల్ సాంగ్ త్వరలోనే షూట్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. హృతిక్, తారక్ సూపర్ స్టైలిష్ మాస్ డ్యాన్సర్లు అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ఇద్దరి కాంబోలో వరల్డ్ క్లాస్ మెస్మరైజింగ్ సాంగ్‌ను ఎ÷-లాన్ చేశాడట.వార్ ఫస్ట్ పార్టులో హృతిక్, టైగర్ ష్రాఫ్ కాంబోలో ఇలాంటి సాంగ్ పెట్టారని తెలిసిందే. ఈ సారి వార్ 2లో రాబోయే పాట నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. యశ్ రాజ్ ఫిలింస్ స్టూడియోలో 10 రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ చిత్రంలో తన పాత్ర కోసం ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ ఫిట్‌నెస్ ఎక్స్‌పర్ట్‌తో రెండు వారాలపాటు ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడని ఇన్‌సైడ్ టాక్. వార్ 2లో తారక్ నెగెటివ్ షేడ్స్‌తో సాగే స్పై రోల్‌లో కనిపించనున్నాడని తెలుస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో ప్రాజెక్టు వార్ 2 కావడం విశేషం.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com